प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक

RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi

Website : www.rbi.org.in

ई-मेल/email : helpdoc@rbi.org.in

**संचार विभाग,** केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001

**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

**తేదీ:22/02/2024**

## మహారాష్ట్రలోని నాసిక్‌లో గల జన్‌సేవ సహకార బ్యాంకు లిమిటెడ్‌పై ఆర్.బి.ఐ ద్రవ్య జరిమానా విధింపు

మహారాష్ట్రలోని నాసిక్‌లో గల జన్‌సేవ సహకార బ్యాంకు లిమిటెడ్‌పై భారతీయ రిజర్వు బ్యాంకు(ఆర్.బి.ఐ) 2024 ఫిబ్రవరి 13 నాడు జారీ చేసిన ఆర్డర్ ద్వారా రూ.50 వేల ద్రవ్య జరిమానా విధిస్తున్నట్లు ప్రకటించింది. "డైరెక్టర్లకు, బంధువులకు, వారు ఆసక్తి ఉన్నటు వంటి సంస్థలు/అన్యసంస్థలకు రుణాలు, అడ్వాన్సులు జారీ", "డైరెక్టర్లకు రుణాలు మరియు అడ్వాన్సులు మొదలగునవి – డైరెక్టర్లు ష్యూరిటీ/గ్యారంటర్లుగా స్పష్టీకరణ" వంటి విషయాల్లో ఆర్.బి.ఐ జారీ చేసిన మార్గదర్శకాలకు జన్‌సేవ సహకార బ్యాంకు లిమిటెడ్ కట్టుబడి ఉండకపోవడంతో ఆర్.బి.ఐ ఈ ద్రవ్య జరిమానాను విధించింది. బ్యాంకింగ్ నియంత్రణా చట్టం, 1949లోని సెక్షన్ 46(4)(i) మరియు సెక్షన్ 56తో కలుపుకుని, సెక్షన్ 47A(1)(c) కింద ఆర్.బి.ఐకి కల్పించబడిన అధికారాలను వినియోగించుకుని ఈ జరిమానా విధింపబడింది.

ఈ చర్య నియంత్రణా ప్రమాణాలకు కట్టుబడి ఉండటంలో లోపాల కారణంగా తీసుకున్నదే కానీ, బ్యాంకు తన వినియోగదారులతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటుపై వ్యక్తీకరించే అభిప్రాయంగా మాత్రం పరిగణించరాదు.

**నేపథ్యం**

2022 మార్చి 31 నాటికి బ్యాంకు ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న ఆర్.బి.ఐ ఆ బ్యాంకుపై చట్టబద్ధమైన తనిఖీ నిర్వహించింది. తనిఖీ నివేదిక, ప్రమాద అంచనా నివేదిక, ఇతర సంబంధిత నివేదికల పరిశీలనల్లో (1) డైరెక్టర్ సంబంధిత రుణాన్ని జారీ చేసిందని, (2) హామీదారుగా ఉన్న బ్యాంకు డైరెక్టర్ బంధువుకు బ్యాంకు రుణం మంజూరు చేసిందని వెల్లడైంది. దీంతో, తాము జారీ చేసిన మార్గదర్శకాలను పాటించనందుకు ఎందుకు ద్రవ్య జరిమానా విధించకూడదో తెలుపాలంటూ జన్‌సేవ సహకార బ్యాంకుకు ఆర్.బి.ఐ షోకాజు నోటీసు జారీ చేసింది.

నోటీసుకు బ్యాంక్ ఇచ్చిన ప్రత్యుత్తరం మరియు వ్యక్తిగత విచారణ సందర్భంగా ఇవ్వబడిన మౌఖిక సమర్పణలు పరిగణనలోకి తీసుకున్న తదుపరి, బ్యాంక్ ద్వారా ఆర్.బి.ఐ ఆదేశాల ఉల్లంఘన జరిగిందని, పైన పేర్కొన్న అభియోగం వాస్తవమని మరియు ద్రవ్య జరిమానా విధించదగినదేనని, భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చింది.

**(శ్వేతాశర్మ)**
**డిప్యూటీజనరల్ మేనేజర్**

**పత్రికా ప్రకటన :2023-2024/1918**